303283

నాధినా దానన్
మెరిసే దంతములకు
మరియు ఆరోగ్యవంతమైన చిగుళ్ళకు
హాసన్ టొబాకోలయ, కలకత్తా-5

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

# ఆంధ్రపత్రిక

Regd. H. No 506 FOUNDER DESODHARAKA K NAGESWARARAO సంపుటం 56. సంచిక 229

విజయవాడ. సోమవారం 24 - 11 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

పండిత డి.గోపాలాచార్యులవారి
రక్తశోధక రక్తవృద్ధికి
చ్యవనప్రాశన దగ్గులకు
1898 నుండి ప్రసిద్ధి గాంచినట్టి
ఆయుర్వేదాశ్రమం(ప్రై.)లిమిటెడ్
100.జి.ఎన్.రోడ్, మదరాసు.17

# సోషలిజం సాధనకు ప్రభుత్వంచే గట్టిగా ఆర్థిక పథకాల అమలు

## ఎ.ఐ.సి.సి. సమావేశంలో శ్రీమతిఇందిరాగాంధివాగ్దానం

### కాంగ్రెస్‌తాత్కాలిక అధ్యక్ష పదవి

#### సంజీవయ్య అభ్యర్థిత్వానికి బ్రహ్మానందరెడ్డి వ్యతిరేకత

న్యూఢిల్లీ, నవంబరు 23: ఎ. ఐ. సి. సి. రిక్విజిషన్ సమావేశంలో కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షులుగా శ్రీ దామోదరం సంజీవయ్య ఎన్నికకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా వ్యతిరేకించడంతో, తమిళనాడు నాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యంను ఎన్నుకోవడం జరిగిందని ఎప్పుడు తెలియవచ్చింది.

రిక్విజిషన్ సమావేశం ఏర్పాటులో శ్రీ సంజీవయ్య దురుసుగా ప్రముఖ పాత్ర నిర్వహించారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కూడా తాత్కాలిక అధ్యక్షులుగా శ్రీ సంజీవయ్య పేరుకు సుముఖులని అందరూ భావించారు. కాని ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ సంస్థలోను, పార్లమెంటు సభ్యుల్లోను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి గల బలాబలాలు దృష్ట్యా తాత్కాలిక కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలో ప్రధాని శ్రీమతి గాంధి కాదనలేక ఎరుపుంగా వుండిపోయారని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

- - ః ః - -

న్యూఢిల్లీ, నవంబరు 23: రిక్విజిషను ఎ. ఐ. సి. సి. సమావేశంచే కాంగ్రెసు అధ్యక్షుడనుంచి "తొలగించబడిన" శ్రీ ఎస్. నిజలింగప్పకు తమ మద్దతు ప్రకటించేందుకు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ రాజేశ్‌శర్మ నాయకత్వాన ఢిల్లీ కాంగ్రెసువాదులు ఈ ఉదయం 6 జనపథ్ వద్ద సభజరిపారు.

## సత్వరకార్యక్రమాలతయారీకై 10పరిశీలకసంఘాలఏర్పాటు

### భూసంస్కరణల అమలుపై చర్చకు త్వరలో ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 23

దేశంలో సోషలిస్టు సమాజాన్ని స్థాపించడానికి ప్రభుత్వం తన ఆర్థిక కార్యక్రమాన్ని కృతనిశ్చయంతో కొనసాగించగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ జరిగిన రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఉద్ఘాటించారు.

శ్రీమతి గాంధి, ఆర్థిక విధానం పై ప్రకటన చేసిన పిదప, సమావేశం ఆ ప్రకటనపై మూడు గంటల సేపు చర్చ జరిపింది.

రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశం, ఆర్థిక విధానం పై పద్దతి ప్రకారమైన తీర్మానం ఏదీ ఆమోదించలేదు.

వివిధ విషయాలకు సంబంధించి సంఘాల ఏర్పాటు చేయబడతాయనీ ఆ సంఘాల నివేదికలు బొంబాయిలో జరిగే సంపూర్ణ సమావేశానికి ముందుగా కార్యవర్గానికి సమర్పించబడతాయనీ సమావేశంలో తాత్కాలిక అధ్యక్షులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

సంపూర్ణ సమావేశంలో ప్రధానమంత్రి సుబ్రగ్రైన విధాన ప్రకటన చేయగలరని శ్రీ సుబ్రహ్మణ్యం ఆశాభావం ప్రకటించారు.

రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. రెండు రోజుల సమావేశం నేటి మధ్యాహ్నం గం. 1.40 ని. లకు జాతీయ గీతాలాపనతో సమాప్తమవుతుంది.

శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో ఇంకా వివరాలు వివరించారు.

ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరచడంలో సెమరకు ఒక్క అడుగు కూడా వేసే ప్రశ్న లేదు మీకు నేను స్పష్టమైన హామీ ఇస్తున్నాను'' అని ప్రకటించగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

మరింతవేగంతోమనంపులోగమించడలచామని మా సహాయంలేదు ప్రజలవద కార్యాలేదు కాంగ్రెసు పార్టీ సహకారంతోను పేదలకంపై పరిశీలన పట్టుగల పరాలం కొనసాగించగలమని విశ్వాసం నాకు వున్నది. ఆర్థిక విధానం పై చర్చను ప్రకటిస్తూ ప్రధాన మంత్రి ప్రకటించారు.

"అవడి, భువనేశ్వర్, బెంగుళూరు, తదితర చోట్ల జరిగిన పెక్కు సభలలో కాంగ్రెసు పార్టీ ఆర్థిక సమస్యల పై అనేకతీర్మానాలు చేసింది. ఈ తీర్మానాలలో పేర్కొన్న పతి అంశాన్ని అమలు పరుస్తామని నేను మీకు హామీ యిస్తున్నాను.

ఈ ఎ. ఐ. సి. సి. సమావేశ కాలం పరిపూర్ణంగా వున్నందున ఆర్థిక కార్యక్రమంలోని వివరాల జోలికి నేను పోదలంలేదు. అందుచేత స్థూలంగా మన ఆర్థిక విధానాన్ని మీ ముందు వుంచదలచాను.

గతంలో కాంగ్రెసు ఆమోదించిన ఆర్థిక కార్యక్రమాలను సాధారణ అంశాలతో రూపొందించడం జరిగింది. ఈ పథకాలను వివరంగా తయారు చేయవలసి వుంది. అందుచేత ఈ చరిత్రాత్మకమైన ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆర్థికపథకాల వివరాలను సాధ్యమైనంత త్వరలో రూపొందించేందుకు మన సభ్యులతోనే వివిధ సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి. కాంగ్రెసు మహాసభలు ప్రారంభం కావడానికి ముందే ఈ కమిటీలు తమ కార్యక్రమాలను పూర్తిచేసి నివేదికలను అందజేయాలి. ఆర్థిక విధానంలో పేర్కొనబడిన ప్రాధాన్యం గల పథకాలను ముందుగా చేబట్టి వాటిని వెంటనే

మిగతా 3 వ పేజీలో

## తాత్కాలిక కార్యవర్గం

న్యూఢిల్లీ, నవంబరు 23: శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతను ఏర్పడిన తాత్కాలిక కాంగ్రెస్ కార్యవర్గానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీత సహా తొమ్మిది మంది నిలిచినప్పు కార్యవర్గ సభ్యులు, మధ్యప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా నేడు ఎన్నికైనారు.

వారి పేర్లు ఇవి: శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీయుతులు జగ్జీవన్‌రాం, పక్రుద్దీన్ అలీ అహమ్మద్, కె. బి. చవాన్, కాసు బ్రహ్మానందరెడ్డి, మోహన్‌లాల్ సుఖాడియా, ఉమాశంకర్ దీక్షిత్, డాక్టర్ శంకర్ దయాల్‌శర్మ, వి. పి. నాయక్, డి. పి. మిశ్రా.

### నామినేటెడ్ సభ్యులు

ఈ క్రింది వారిని తాత్కాలిక కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం నామినేట్ చేశారు.

శ్రీయుతులు హెచ్. ఎస్. బహుగుణ, కె. ఆర్.గణేష్, చంద్రజిత్ యాదవ్, సిద్ధార్థ శంకర్‌రే,సయద్‌మీర్ ఖాసిం, కె. కరుణాకరన్, మల్లప్పి కొల్లూరు, డి. సంజీవయ్య, సర్దార్ లఖ్మా, శ్రీమతి నందినీ సతపతి.

వీరు కాక కాంగ్రెసు ముఖ్య మంత్రులందరు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీయుతులు స్వరణ్‌సింగ్, గుల్జారీలాల్‌నందా, పరే సింగ్‌రావు గయక్వాడ్, చంద్రశేఖర్, టి. టి. కృష్ణమాచారియారులు ప్రత్యేక ఆహ్వానితులుగా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాలకు హాజరు కాగలరని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

తాత్కాలిక కార్యవర్గానికి ఎన్నిక కావలసిన 10 సీట్లకు 18 మంది అభ్యర్థుల తరపున మొత్తం 42 నామినేషను పత్రాలు దాఖలు అందినవి.

వారిపేర్లు ఇవి:—

శ్రీయుతులు డి. పి. మిశ్రా, ఎస్.డి. శర్మ, కె. బ్రహ్మానందరెడ్డి, పక్రుద్దీన్ అలీ అహమ్మద్, మోహన్‌లాల్ సుఖాడియా, ఉమాశంకర్ దీక్షిత్, వై. ఎస్. పార్మర్, చంద్రశేఖర్, వి. పి. నాయక్, వై. బి. చవాన్, శ్రీమతి ఇందిరాగాంధి, జగ్జీవన్‌రాం, మల్లప్పకొల్లూరు, కె. డి. మాలవ్య, ఎ. ఎం. తరీక్, శ్రీమతి ముకుల్ బెనర్జీ, ఎల్. ఎన్. జా, పి. పి. శర్మ నామినేషను పత్రాలు సల్లపని ప్రకటించారు. నిర్ణీత సమయం తర్వాత వాపసు దాఖలు చేయడం ఇందుకు దారితీసింది పేర్కొన్నారు.

యువతరుపక్షాన నాయకుడు శ్రీ చంద్రశేఖర్ పోటీ నుంచి విరమించుకున్నారు. ఆయనను కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షులుగా నామినేట్ చేయగలరని భావించారు. కాని చివరకు అలా జరగలేదు.

తాత్కాలిక కార్యవర్గం తొలి సమావేశం ఆదివారం రాత్రి ప్రధాని భవనంలో జరుగుతుంది.

## కాంగ్రెస్ కార్యవర్గం నుంచి "సిండికేట్" వర్గం తొలగింపు

### సుబ్రహ్మణ్యం తీర్మానానికి రిక్విజిషన్ సభ ఆమోదం: కొత్త కార్యవర్గం ఎన్నిక

న్యూఢిల్లీ, నవంబరు 23:

కాంగ్రెసు కార్యవర్గంలో శ్రీ నిజలింగప్ప వర్గానికి చెందిన 11 మంది సభ్యులను తొలగిస్తూ పార్టీ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించడంతో నేడిక్కడ ఎ ఐ. సి సి. రెండవ రోజు సమావేశం ప్రారంభ మైంది.

కార్యవర్గంలోని 11 మంది సభ్యులు నవంబరు 21 వ తేదీ శ్రీనిజలింగప్ప అధ్యక్షతన సమావేశమై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కాంగ్రెసుపార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తూ నిర్ణయించారు. ఈ నిర్ణయం ఫలితంగా పార్టీలో తీవ్రవిభేదాలు ఏర్పడి నిన్న రిక్విజిషను ఎ. ఐ.సి.సి. సమావేశాలు ఇక్కడ ప్రారంభం కావడానికి దారి తీసింది

ఢిల్లీలో జరుగుతున్నరిక్విజిషను ఎ.ఐ.సి.సి. సమావేశంకాంగ్రెసుకార్యవర్గంలోని11మంది సభ్యులనేడు తొలగించింది. ఈ కార్యవర్గం లోగడ శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన ఏర్పాటు అయింపబడింది.

కార్యవర్గ సభ్యులను తొలగించే తీర్మానాన్ని తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేటి సమావేశంలో ప్రతిపాదించారు.

ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఒక సభ్యుడు వోటు చేశారు. కార్యవర్గంనుంచి తొలగించబడిన 11 మందిగాక మిగతా సభ్యులైన శ్రీమతి ఇందిరాగాంధి, జగ్‌జీవనరామ్, పక్రుద్దీను ఆలీఅహ్మద్, వై. బి. చవాన్,మోహన్‌లాల్ సుఖాడియా, వి. పి. నాయక్, బ్రహ్మానందరెడ్డి, శంకర్‌దయాల్‌శర్మ, ఉమాశంకర్ దీక్షిత్‌లు తమ రాజీనామాలు సమర్పించి వండును, మిగతా కార్యవర్గ సభ్యులను తొలగించడమైనది''

ఈ తీర్మానాన్ని వోటింగుకు పెట్టగా ఒకరు తప్ప మిగతా సభ్యులంతా దీనికు కూలంగా వోటు చేశారు.

రాజీనామా చేసిన పాత కార్యవర్గ సభ్యులందరూ కొత్త కార్యవర్గంలోకి తిరిగి ఎన్నుకోబడతారని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించగానే యువకుల వివరం ఏమి చేశారని 'యంగ్ టర్క్' నాయకులలో ఒకరైన శ్రీ మోహన్ ధారియా ప్రశ్నించారు. నియామకాలు జరిగేటప్పుడు యువకులను తప్పకుండా దృష్టిలో పెట్టుకుంటామని శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిచ్చారు.

తొమ్మిది మంది సభ్యులను ఒకే సారి ఒకే తీర్మానం ద్వారా ఎన్నుకోవడానికి బదులు ప్రతి సభ్యునికి మామూలు పద్ధతిలో ఎన్నిక జరపాలని ఒక సభ్యుడు సూచించారు.

10 వ సభ్యుడు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకయ్యేందుకు ఐక్యత ప్రదర్శించాలని పార్టీ అధ్యక్షుడు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

తీసుకోదలచామని, సభ్యులను నియమించడంలో యువకులను దృష్టిలో పెట్టుకుంటామని తెలిపారు.

కాంగ్రెసు కార్యవర్గంనుంచి నేడు తొలగించబడిన వారిలో శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, ఎస్. కె. పాటిల్, కె. కామరాజు, అతుల్యఘోష్, సి. బి. గుప్తా, కె. పి. అబ్రహోల్, సదిక్‌అలీలు కూడా వున్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రతిపాదించిన తీర్మానంలో క్రింది వివరాలు వున్నవి.

"కార్యవర్గంలోని పెక్కుమంది సభ్యులు న్యాయవిరుద్ధంగా తొలగించబడినందున, సక్రమంగా ఏర్పడి వున్న కార్యవర్గమనేది పని చేయడం లేదు కాబట్టి, ప్రస్తుతం 11 మంది సభ్యులు గల పార్టీకమైన కార్యవర్గం పార్టీ నియమావళికి విరుద్ధంగా ఈ పని చేస్తున్నందున, క్రింది సభ్యులైన శ్రీమతి ఇందిరాగాంధి, వై. బి. చవాను, జగ్‌జీవన్‌రామ్, పక్రుద్దీన్‌అలీఅహ్మద్, వి. పి. నాయక్, మోహన్‌లాల్ సుఖాడియా, బ్రహ్మానందరెడ్డి, శంకర్‌దయాల్‌శర్మ, ఉమాశంకర్ దీక్షిత్‌లు తమ రాజీనామాలు సమర్పించి వండును, మిగతా కార్యవర్గ సభ్యులను తొలగించడమైనది''

ఈ తీర్మానాన్ని వోటింగుకు పెట్టగా ఒకరు తప్ప మిగతా సభ్యులంతా అనుకూలంగా వోటు చేశారు.

రాజీనామా చేసిన పాత కార్యవర్గ సభ్యులందరూ కొత్త కార్యవర్గంలోకి తిరిగి ఎన్నుకోబడతారని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించగానే యువకుల వివరం ఏమి చేశారని 'యంగ్ టర్క్' నాయకులలో ఒకరైన శ్రీ మోహన్ ధారియా ప్రశ్నించారు. నియామకాలు జరిగేటప్పుడు యువకులను తప్పకుండా దృష్టిలో పెట్టుకుంటామని శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిచ్చారు.

తొమ్మిది మంది సభ్యులను ఒకే సారి ఒకే తీర్మానం ద్వారా ఎన్నుకోవడానికి బదులు ప్రతి సభ్యునికి మామూలు పద్ధతిలో ఎన్నిక జరపాలని ఒక సభ్యుడు సూచించారు.

10 వ సభ్యుడు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకయ్యేందుకు ఐక్యత ప్రదర్శించాలని పార్టీ అధ్యక్షుడు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక విధానాలపై దివాళాకోరుతనం

### ప్రత్యేక ఎ. ఐ. సి. సి. సమావేశాలపై రామ్‌సుభాగ్ సింగ్ విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 23 : ఢిల్లీలో జరుగుతున్న ప్రత్యేక ఎ. ఐ. సి. సి. సమావేశాలు ఆర్థిక విధానాలపై ప్రధాని, లేదా సమావేశం ఆ ప్రకటనపై మూడు గంటల సేపు చర్చ జరిపింది.

రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశం, ఆర్థిక విధానం పై పద్ధతి ప్రకారమైన తీర్మానం ఏదీ ఆమోదించలేదు.

వివిధ విషయాలకు సంబంధించి సంఘాలు ఏర్పాటు చేయబడతాయనీ ఆ సంఘాల నివేదికలు బొంబాయిలో జరిగే సంపూర్ణ సమావేశానికి ముందుగా కార్యవర్గానికి సమర్పించబడతాయనీ సమావేశంలో తాత్కాలిక అధ్యక్షులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

సంపూర్ణ సమావేశంలో ప్రధానమంత్రి సుబ్రగ్రైన విధాన ప్రకటన చేయగలరని శ్రీ సుబ్రహ్మణ్యం ఆశాభావం ప్రకటించారు.

రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. రెండు రోజుల సమావేశం నేటి మధ్యాహ్నం గం. 1.40 ని. లకు జాతీయ గీతాలాపనతో సమాప్తమవుతుంది.

శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో ఇంకా వివరాలు వివరించారు.

ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరచ

### 'బాంకుల జాతీయం నా సూచనే'

#### టి. టి. కె. వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 23 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, బ్యాంకులను జాతీయం చేసేటట్లు శ్రీ టి. టి. కృష్ణమాచారిఅని సలహా ఇస్తూ ఈ చర్య తీసుకోలేదనితాను 1956 లోనే ఎమ్మార్‌లాల్ నెహ్రూకు సూచించానని తెలిపారు.

నేడిక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆర్థిక కార్యక్రమంపై ప్రసంగిస్తూ బ్యాంకులు జాతీయకరణ ద్వారా ఉత్పత్తి పెరిగేలా చూడాలనీ, లేదా బ్యాంకులను నిలిపివేయాలనీ గత బ్యాంకింగు సారధ్యాలను గ్రామాలకు విస్తరించేటట్లు, ఉత్పత్తి దారులనే లోన్లు పొందేటట్లు మనం కాస్త్రీయంగా అడుగు అన్నారు.

### బూట్‌పాలిష్ కుర్రాళ్ళ 'ఉడుతాభక్తి'

న్యూఢిల్లీ, నవంబరు 23 : ఇక్కడ జరిగిన రిక్విజిషను ఎ. ఐ. సి. సి. సమావేశంలో పాల్గొనడానికి కాంగ్రెసు సభ్యులు తామొచ్చినందుకు పారితోషికం ఇవ్వవలసిన బూట్ పాలిష్ కుర్రాళ్ళు ఉడుతాభక్తి ప్రదర్శించారు.

ఈ సంవత్సరం బూట్ పాలిష్ కుర్రాళ్ళు నేడిక్కడి పత్రికల వారితో మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీకోసం తాము రుచికట్టి 'అనుకూలిస్తే' ఈ సేవ చేశామని చెప్పారు. లోని నిరుద్యోగాన్ని పాలుకోసం నిలబడిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి తమ మద్దతును ఈ విధంగా ప్రకటించామని చెప్పారు.

## సామ్యవాదం సత్వర సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

### ఆర్థిక విధానంపై చర్చలో సభ్యుల వాదం

న్యూఢిల్లీ, నవంబరు 23:

సామ్యవాదంపైపు శీఘ్రగతిని పురోగమించాలనీ, ఇందుకు నిర్ణీత కాలంలో పూర్తి కాగల ఒక కార్యక్రమాన్ని రూపొందించాలనీ, ఈవేళ రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి సమావేశంలో ఆర్థిక విధానంపై మూడు గంటలపాటు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు కోరారు.

బ్యాంకుల జాతీయీకరణ అనంతరం తీసుకోవలసిన చర్యల విషయంలో గాని, బ్యాంకులను ఉద్యోగుల అదుపులోనికి తప్పించే విషయంలో గాని, ప్రభుత్వం తగినంత చురుకుగా వ్యవహరించడం లేదని యువనాయకుడు శ్రీ చంద్రశేఖర్ సమర్థించారు.

లాభరహితమైన మూత పరిశ్రమలకు ప్రత్యేక పాలకులను నియమించి రద్దు చేయవలసి వచ్చిన విషయాన్ని కూడా ఆయన పత్రికా ముఖంగా తెలిపారు.

పేదరికం నిర్మూలన జాతీయం చేసిన రంగంపై శ్రీ చంద్రశేఖర్, ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ పి. సి. సేథి విభిన్నమైన ప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సర్దుబాటాన్ని శీఘ్రంగా అమలు చెయ్యాలని శ్రీ సి. సుబ్రహ్మణ్యం వారు కోరారు.

ప్రజల జీవన ప్రమాణాలు పడిపోకుండా కాపాడేందుకు నిత్య చర్యలు తీసుకోవలసి శ్రీ ఆంధ్రపత్రిక కోరారు.

### శ్రీ తరుణ్ కాంతి ఘోష్

పార్టీ ఆర్థిక కార్యక్రమాన్ని స్థూలంగా వివరిస్తూ, ప్రధాని చేసిన ప్రకటనను శ్రీ తరుణ్‌కాంతిఘోష్ బలపరిచారు. పార్టీ పదేండ్ల కాలపరిమితిని పెంచుకోవాలని, ఈ పరిమితి మాగనీరోగా వ్యవస్థాపనను అర్థంచేసుకోవలసి, పేదరికాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలనీ, ప్రజలందరికీ, ముఖ్యంగా నిరుపేద వర్గాలకు కనీసావసరాల ప్రమాణాన్ని పెంచాలని ఆయన సూచించారు.

కార్మికులు, రైతులు మనవుంగా జీవించడం కోసం ఈ పదేండ్ల కాలంలో ఎరిక్షి నీ ఎక్కడ నిలబడిన వేషం, ఆదాయం పెరుగుతుందో అనే విషయం కూడా ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు.

లోపరిత్యం పరిరక్షణ కృషికి సంస్థ పునరంకితం కావలన్నారు. అల్ప సంఖ్యాక వర్గాల ఆస్తి పాస్తులకు ప్రమాణాలు రక్షణ కల్పించాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 20 సం. ఎత్తులలం పితృత్వకరాదా, గాంధి శతజయంతి సంవత్సరంలోనే గుజరాత్‌లో మతకలహాలు సంభవించడం దురదృష్టకరమని కొనియాడారు.

మనం మాటలు, వాగ్దానాలు తప్ప చేతలు చేలుపనే భావాలు బాగా బలపడి పోయిన కారణంగా కార్మిక వర్గంతో పార్టీ సంబంధాలను గోల్పోయినట్లన్నారు.

### చంద్రశేఖర్ ఉద్వేగ పూరిత ప్రసంగం

యువ తరుపక్షాన్ని చంద్రశేఖర్ ఉద్వేగపూరితంగా మాట్లాడుతూ, యువ నాయకత్వం మార్పువల్లనే, రాత్రి రాత్రి జీవనంలో పేదరికం పోదనీ, కొత్త ఆశ జనించిందనీ తాము అనుకోవడం లేదన్నారు.

కొన్ని అడ్డంకులను తొలగించడానికి మాత్రమే ఈ మార్పు పనికి వస్తుందనీ, సంస్థలో బయట వర్గాల మధ్య సంఘర్షణ తీవ్రమవుతుందని ఆయన అన్నారు. కాని ఇవన్నీ ఎంత్ర పనులుగా మారాలన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

## ప్రజాస్వామ్యపద్ధతి సోషలిజం తొందరపడితే వచ్చేది కాదు

### కాంగ్రెసు మహాసభ

న్యూఢిల్లీ, నవంబరు 23: కాంగ్రెసు మహాసభను డిసెంబరు 26 వ తేదీనుంచి 28 వ తేదీవరకు బొంబాయిలో జరపాలని అఖిలభారత కాంగ్రెసు సంఘం నేడు నిశ్చయించింది.

ఎ. ఐ. సి. సి., విషయ నిర్ణయ సంఘం డిసెంబరు 26 నుంచి 28 వరకు సమావేశమవుతాయి. మహాసభ డిసెంబరు 28 వ తేదీన జరుగుతుంది.

లక్నో, నవంబరు 23: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా తమ మంత్రివర్గాన్ని విస్తరించాలని నిర్ణయించారు.

నల్గురు మంత్రులను, నలుగురు సహాయ మంత్రులను, 11 మంది ఉపమంత్రులను తీసుకోవాలని నిర్ణయించారు. కొత్త మంత్రులు నేటి మధ్యాహ్నం ప్రమాణస్వీకారం చేయగలరని ప్రభుత్వ కార్యాలయం ప్రకటన ఒకటి తెలియజేసింది.

### రిక్విజిషన్ సభలో టి. టి. కె. హెచ్చరిక

#### "శీఘ్రంగా సామ్యవాదం" పాధనూర్చి మాట్లాడటం తగదనీ, ప్రజాస్వామ్యానికి పద్ధతులద్వారా దానిని అక్షరీకరించాధించే వీలులేదనీ మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ఈవేళ రిక్విజిషన్డ్ ఎ ఐ. సి. సి. సమావేశంలో సభ్యులకు హెచ్చరిక చేశారు.

న్యూఢిల్లీ నవంబర్ 23.

ఆర్థిక వ్యవస్థలోని ప్రధానమైన రంగాలపై కొంత అదుపు ప్రవేశపెట్టడం సామ్యవాదానికి అవసరమనీ, అందువల్ల మనకు లక్ష విషయాలపై ఉప్పందం ముఖ్యమనీ కూడా శ్రీ కృష్ణమాచారి, పార్టీ ఆర్థిక కార్యక్రమంపై ప్రధానమంత్రి ప్రకటించిన వర్గాలో పేర్కొంటూ చెప్పారు.

గతంలో తీసుకున్న చర్యలలో పైరువ్యాలు చాలా ఉన్నవనీ దేశం సాధించిన ప్రగతి వాటి మూలంగా నిర్విఘ్నమైనదనీ శ్రీ కృష్ణమాచారి అన్నారు.

జాతీయకరణకు తాము వ్యతిరేకులు కాదనీ, అయితే జాతీయకరణ సమాధాన సాధనే నిరంతరం కొనసాగుతూ వుండాలనీ ఆయన చెప్పారు.

ఉత్పత్తి సాధనాలను ఇదివరకే అదుపు చేయడం జరిగిందనీ, ప్రభుత్వ రంగంద్వారానే ప్రభుత్వ రంగం అదుపులో ఉన్న సంస్థల ద్వారానే ఎంపిక వ్యవస్థపై అదుపు ఉండేటట్లు చూడటం అవసరమనీ శ్రీ కృష్ణమాచారి తెలియజేశారు.

దేశం ఎదుర్కొంటున్న సమస్యలను క్రమపద్ధతిలో పరిష్కరించవలసి ఉంటుందనీ, వ్యవసాయ నిరంతరాయంగా కొనసాగాలనీ శ్రీ కృష్ణమాచారి తెల్పారు.

"మనం గుత్తస్వామ్యాలను నిరోధించాలి. వ్యక్తిగత ఆదాయాలను అదుపు చెయ్యాలి. ఖర్చును అదుపు చెయ్యాలి.

"సామ్యవాదంలో మనకు విషయమేమంటే కేవలం మేనేజరు, యజమాని మధ్యనే కాక, యంత్రాలను నడిపే సిబ్బంది కూడా పని చెయవలసివస్తుంది'' అని ఆయన వివరించారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి తమ ప్రసంగంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"దేశం ఎదుర్కొంటున్న సంక్షోభం, ఆర్థిక సమస్యలలోని ఒడుదుడుకులపై ఎంతకాలం సమస్యలు దృష్టిలో పెట్టుకోవాలి. సామాజిక మేలుకోసం ప్రతి కోణాన్ని నిశితంగా పరిశీలించాలి.

సంపన్నులను ఎందుకోట్టే ప్రతిపాదికపై తప్పే సవరణం ఎలాంటి ఫలితాలను ఇస్తుంది.

సమస్యలు ఇంతే ఏకరీతి పరిష్కారంలోను, సమస్యల నిగిడేతను అరికట్టడంలోను అవకాశాలను మరింత న్యాయబద్ధంగా పంచిపెట్టడంలోను యువకార్యకర్తలు ప్రభుత్వంపై ఎన్నో కోర్కెలను పెట్టగలరని కోరుతున్నాను.

కొత్త పరిశ్రమలు ప్రారంభించడంలోను, కార్మికులకు పాక్షికంగా సమకూర్చడంలోను సత్వర సహకారాలకు ప్రాధాన్యం కలిగించడంలోను కూడా ప్రభుత్వం శ్రద్ధ వహించేటట్లు యువకార్యకర్తలు చూడాలి.

### దశవర్ష ప్రణాళిక

అదే సమయంలో కాంగ్రెసు పార్టీ దశవర్ష ప్రణాళికను రూపొందించాలి. ఈ ప్రణాళిక కేంద్రీకరణ పద్ధతిలో కాకుండా ప్రజాస్వామ్యపద్ధతిలో పూర్తి చేయడానికి ఆయన సూచించారు. కాని ఇవన్నీ ఎంత త్వరగా పనులు జరుగుతాయో అంత త్వరగా పనులు జరుగుతాయని ఆయన అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

## తమిళనాడు, గుజరాత్, మైసూర్లకుఆడ్‌హాక్ పి.సి.సి.లు

### సుబ్రహ్మణ్యం యోచన: కార్యవర్గంతో చర్చించిన అనంతరం తుదినిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 23: తమిళనాడు, గుజరాత్, మైసూరు, రాష్ట్రాలకు ఆడ్‌హాక్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలను నియమించాలని కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యంఅలోచిస్తున్నారు. ఈ మూడు రాష్ట్రాలు ప్రస్తుతం మనదేశపు ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలు శ్రీ నిజలింగప్పవర్గం ఆధీనంలో ఉన్నాయి.

ఈ విషయంపై కార్యవర్గాన్ని సంప్రదించిన అనంతరం తుది నిర్ణయం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సిద్ధాంతం పి. టి. ఐ. విలేకరికి తెల్పారు.

రిక్విజిషన్డ్ సమావేశానికి ఎ. ఐ. సి. సి. ప్రతినిధులతో పాటు తమిళనాడునుంచి వచ్చిన సుమారు 150 మంది కాంగ్రెసువాదులు ఈ మధ్యాహ్నం సమావేశమైనప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం ఈ ఆడ్‌హాక్ సంఘాలలోని విషయాలు వెల్లడించారు.

శ్రీమతి గాంధి నాయకత్వానికి విధేయులైన కార్యకర్తలు రాష్ట్రంలో ఎవరి ఆధ్వర్యంలో పని చెయ్యాలని కొందరు కార్యకర్తలు ప్రశ్నించగా ఆయన ఈ విషయం [illegible] అన్నారు.

శ్రీ కామరాజును విమర్శించగల, దేశంలోను, పార్టీలోనూ సమస్యలు వచ్చిన సందర్భాలలో పార్టీని గూర్చి పార్టీ అనుయాయులకు వివరించగలిగిందని శ్రీ టి. టి. కృష్ణమాచారి కార్యకర్తలకు సూచించగా, "కామరాజు మా నాయకుడు [illegible] మా నాయకుడు'' అని వారు వినాదాలు చేశారు.

తొగనాడు రాష్ట్రంలో కామరాజు ఇంకా స్థానం ఉన్నదనీ, ఆయన పలుకుబడిని తగ్గించి అంచనావేయరాదనీ శ్రీ కృష్ణమాచారి అన్నారు.

శ్రీ కామరాజులాంటి అగ్రనాయకుడు కాంగ్రెసునుంచి శ్రీమతి గాంధిని తొలగించాలని ప్రతిపాదనను బలపరిచారంటే తమకు బాధగా వున్నదనీ, ఇది దేశానికి, పార్టీ భవిష్యత్తుకు తీవ్ర పరిణామాలు కలిగించే నర్వ అనీ శ్రీ కృష్ణమాచారి తెల్పారు.

## గుజరాత్‌లో పోటీ కాంగ

కావలెను

అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్లుగను సిగ్నలర్సుగను, టెలిఫోను అండ్ వైర్‌లెస్ ఆపరేటర్లుగా ఉద్యోగములకు శిక్షణ యివ్వబడును. వివరములకు 1—00 ఎం. ఎ. చేయుము. I. T. T College (Recognised) 4 18 Brod pet Guntur - 2.

NOTICE

[illegible] వీరభద్రస్వామిగారి పత్రత కుమారుడును, హా క్షయింటు శ్రీమతి వ్యాసా వర్జుల రామాయమ్మగారి భర్తయునగు శ్రీ వ్యాసావర్జుల జగన్నాధరావుగారు కొన్నివంకరం లనుండి మతి స్థిమితం లేక పోతు తద్భర్తృ క్షేత్రంలో వారి ఉద్యోగమునకు సెలవు పెట్టి పోందు తీసికొనుచు పరిస్థితి రానురాను ఉద్రిక్తముకాగా, నాగపూరు మెంటల్ ఆసుపత్రిలో తేర్పబడి కొంతకాలం మందుతుంపబడినను లాభము కలుగక, మతిస్థిమితములోచేసా జ్ఞానం పూర్తిగా కోల్పోయినందున వారి పరిస్థితిని కొందరు అనువు చూసికొని దురుద్దేశముతో వారిచేత దస్తావేజులు వ్రాయించుకొన ప్రయత్నం చేయుచున్నందున, సదరుమాక్షయింటు భర్తగారు వ్రాయునట్టి జబ్బపత్రములుగాని లేక ఎట్టి ఇతరదస్తావేజులుగాని ఎంతమాత్రం కట్టుదిట్టాలు చెల్లవనియును, అందువలనవారికి మాక్షయింటు ఏవిధముగా భాద్యులుకారని సదరు మాక్షయింటు భర్తగారి ఆస్తిపాస్తులను కొందు చేయ్యవనియు ఇందుమూలముగాతెలియపరచటమైనది. దినపల్లి వెంకటరత్నం, ఎడ్వోకేటు హైదరాబాదు 27-10-69.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వేలం నోటీసు

తేది 26—11—69 ఉదయం 11 గంటలకు బెటారు ట్రాక్టరు మౌల్డు బ్లై (Mould board Plough) కాకినాడ ప్రభుత్వ డైరీ ఫారం ఆవరణలో బహిరంగముగా వేలం చేయబడును. వేలములో పాల్గొనదలచు రూ. 50/-లు ధరావత్తు ముందుగా చెల్లించి వేలములో పాల్గొనవలయును.

వేలములో గెలుపొందనివారికి ధరావత్తు వేలము ఆరునెలలు వాపసు చేయబడును. గెలుపొందినవారు సేల్సు టాక్సు 5% తో సహా పూర్తిగా సొమ్ము చెల్లించి వెంటనే నాగళ్లమ ఫారం ఆవరణలోనుండి తీసుకునిపోవలయును.

వేలము ఏ కారణము తెలుపకయే రద్దు చేయుటకుగాని, గడువును పొడిగించుటకుగాని డైరీ ఫారం సూపరింటెండెంటువారికి పూర్తి అధికారము కలదు. పూర్తి వివరములు సూపరింటెండెంటు డైరీ ఫారం, కాకినాడ వారి ఆఫీసునుండి ఆఫీసు సమయములో పొందవచ్చును. వి. వెంకటేశ్వరరావు, సూపరింటెండెంటు, టెటిల్ కమ్ డైరీ ఫారము, కాకినాడ.

కావలెను

కడపజిల్లా, జమ్మలమడుగు ప్రాథమిక సహకార భూమితనఖా బ్యాంకునందు "అకౌంటెంటు"గా రు. 100 లు స్కేలుపై పని చేయుటకు ఈ క్రింద కనుపరచిన విద్యార్హతలు గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగము తాత్కాలికము మరియు ఆంధ్రప్రదేశ్ సహకార భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులవారి ఆమోదము మేరకు మరియు బ్యాంకు సిబ్బంది నిబంధనలపై ఆధారపడి ఉండును. ఉద్యోగార్హతలు: 1. అభ్యర్థి ఏ ఒక రికగ్నయిజ్డ్ (Recognised) యూనివర్సిటీలో బి. కాం. (B. Com) పట్టభద్రుడై ఉండవలెను. లేదా బి.ఏ. (ఆర్ట్సు) లేక సైన్సులో పట్టభద్రుడై మరియు ఏ ఒక నిర్ణీత సహకార శిక్షణాలయములో శిక్షణ పొంది యుండవలయును. 2. ఏ ఒక సహకార భూమితనఖా బ్యాంకునందు 3 సంవత్సరముల అనుభవము గల్గియుండి, సూపర్‌వైజర్‌గానూ, గుమాస్తాగాని పనిచేసి ఉండవలెను. 3. అభ్యర్థి బ్యాంకునందు ఉద్యోగములో చేరునాటికి 27 సంవత్సరములకు మించి ఉండకూడదు. 4. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను తేది 5—12—69వ సా. 5 గంటలకు జమ్మలమడుగు ప్రాథమిక సహకార భూమి తనఖా బ్యాంకు కార్యదర్శిగారికి అందునట్లు చేయవలెను. తరువాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు.

(సం.) M. P సంజీవరెడ్డి, సెక్రెటరీ. భూమి తనఖా బ్యాంకు, జమ్మలమడుగు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, నున్నవరం తాలూకా, బుద్ధవరం హైడ్రిమిట్టింగ్ ప్లాంటు ఉపయోగమునకొరకు హెచ్చారు సంచులు మరియు గోనెసంచులు సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు హెచ్చారు సంచులు మరియు గోనెసంచులు సప్లయి చేయుటకు టెండరు) అని టెండరు కవరుపై వ్రాసిన టెండర్లను, ప్రతిక్షు ఆఫీసరు, హైడ్రిమిట్టింగ్ ప్లాంటు, బుద్ధవరం వారికి చేరునట్లు చేయుకోరబడుచున్నవి.

| వరుస నెం. | వివరము | పరిమాణము | షెడూలుగా కావలసిన సంఖ్య |
|---|---|---|---|
| 1. | హెచ్చారు సంచులు | 80 సెం మీ × 50 సెం మీ (50 Kg Capacity) | 15,000 |
| 2. | గోనె సంచులు | 100 సెం మీ × 70 సెం మీ | 12,000 |

డిపాజిట్టు చేయవలసిన ధరావత్తు హెచ్చారు సంచులు రు. 500/- గోనెసంచులు రు. 500/-

టెండరు షెడ్యూలు మరియు ఇతర వివరములు పని దినము లన్నింటిలోను ఉదయం 10-30 గం. లకు మరియు సాయంత్రం 5 గం. లకు మధ్య పెట్టు 15 రూ. 5-15 పైసలు (ఇదు రూపాయి పదిహేను పైసలు) మాత్రము చెల్లించి బుద్ధవరం హైడ్రిమిట్టింగ్ ప్లాంటు ప్రాథమిక సహకార భూమి తనఖా బ్యాంకు కార్యదర్శిగారికి అందుబాటులో ఉన్నప్పుడు ఆఫీసరువారి ఆఫీసు నుండి పొందవచ్చును. టెండరు అందుకొనుటకు ఆఖరుతేది 22-12-69 మధ్యాహ్నము 3-00 గం. లకు. అదేదినము మధ్యాహ్నము 3-30 గంటలకు బుద్ధవరం హైడ్రిమిట్టింగ్ ప్లాంటు ప్రాథమిక సహకార భూమి తనఖా బ్యాంకు ఆఫీసరువారి ఆఫీసు నందు టెండర్లు తెరువబడును.

సి. హనుమంతరావు, ప్రాథమిక ఆఫీసరు, హైడ్రిమిట్టింగ్ ప్లాంటు, బుద్ధవరం

WANTED

మంచి ఉద్యోగావకాశములున్న రేడియో టెక్నిషియన్, టెలిగ్రాఫ్ సిగ్నలర్సు, వైర్‌లెస్, టెలిఫోన్ ఆపరేటర్సు ఉద్యోగముల ట్రయినింగు. వివరములకు 50 పైసలు పంపుడు. I. T. Technology. (Recognised) Post Box No. 6. Rajahmundry - 2.

ది రాజమండ్రి కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, రాజమండ్రి (లాలాచెరువు)

మహాజన సభ నోటీసు

రాజమండ్రి కోఆపరేటివ్ స్పిన్నింగ్సు మిల్సు లిమిటెడ్ వారి మహాజనసభ సమావేశము 10-12-1969 తేదీ బుధవారం ఉదయం 10 గం. మిల్సు ఆవరణములో జరుపబడును. మిల్సు వాటా దారులందిరూ మహాజనసభ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

సర్దార్ ఆలీఖాన్, సెక్రెటరీ-డైరెక్టర్

రాజమండ్రి (లాలా చెరువు) 20-11-69.

ప్రకటన

గుంటూరు జిల్లా, ఒంగోలు తాలూకా తిమ్మసముద్రం గ్రామములో 11-12-1969వ ప్రారంభింపబోవు శ్రీ గోరంట్ల వెంకన్న ఆయుర్వేద వైద్యశాలలో పని చేయుటకుగాను యీ క్రింది పోస్టులకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) డాక్టర్—1GCIMలేక వైద్యులు క్వాలిఫికేషను. (2) ఆయుర్వేద వైద్యములో కాంపౌండరు—1 (ఎక్కువ వైద్యములో అనుభవం కలిగియుండవలెను) పిరికి గవర్నమెంటు స్కేలు ఇవ్వబడును. వారికిగలఅనుభవములను తెలుపుచూ దరఖాస్తులు ఈ క్రింద నుదహరించిన చిరునామాకు చేరునట్లు పంపవలయును.

డి హనుమంతరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

టెండరు నోటీసు

1971 పరీక్షలకు నిర్ణయింపబడిన ఎస్. ఎస్. సి. హిందీ టెక్స్ట్ పుస్తకములను ముద్రించి సప్లయి చేయుటకై పేరుగల ప్రింటర్సునుండి సీల్డు టెండర్లు దూస్లీ కేటులో కోరబడుచున్నవి.

టెండరు కవరుమీద "టెక్స్ట్ పుస్తకములు ముద్రించుటకు టెండరు ఆఫరు తేది 3-12-1969" అని వ్రాసి సదరు టెండరు ముందుగా లేక ఆ దినము సా. 4 గం. లోగా రిజిస్ట్రారు వారి ఆఫీసునకు చేరునట్లు పంపవలెను. సదరు టెండర్లు అదే రోజు సా. 4-15 గంటలకు తెరువబడును. ఇతర వివరములను స్వంత అడ్రసు మరియు 35 పైసలు గల (11 × 23 సెం.మీ. సైజు) కవరు జతపరిచిన అభ్యర్థన పంపి, రిజిస్ట్రార్ ద్వారా పొందవచ్చును.

యూనివర్సిటీ ఆఫీస్, తిరుపతి తేది 17-11-69 | కే. వి వి సుబ్బరాజు రిజిస్ట్రారు.

తంతి తపాలాశాఖ

సవరణ నోటీసు

తేది 3—8—69 ఆంధ్రపత్రికపేజి 5 లో ప్రకటించిన టెండరు నోటీసు davp 710(248)/69 గా సవరించి ప్రచురించబడినది. అందు పరిమితి తేది 1-1-69 నుండి గుణింపబడునట్లు ప్రకటించబడినది. ఇప్పుడు సదరు తేదీని 1-7-69 గా సవరించి పదునుకొనగోరబడినది. ఈ సవరణవలన దరఖాస్తు చేయుటకు అర్హులైన వారందరు నిర్ణీత దరఖాస్తు ఫారములో తేది 23-12-69 న లేక అంతకుముందుగా పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రా సర్కిల్, హైదరాబాద్-1 వారికి చేరునట్లు దరఖాస్తు పంపవలెను. పారములను ఆంధ్రాసర్కిల్‌లో డి పోస్టు లేక జనరల్ పోస్టు ఆఫీసునుండి గాని పొందవచ్చును పైన తేదీకి దరిమిలా వాయిదాగు దరఖాస్తులు నిరాకరింపబడును. ఇదివరకే దరఖాస్తు చేసియున్నవారు మరల దరఖాస్తు చేయనక్కరలేదు.

davp 710 (501) / 69


# ప్రజాస్వామ్యపద్ధతిని సోషలిస్టు లక్ష్యంతో పురోగమించాలి

## ఎ. ఐ. సి. సి. రిక్విజిషన్ సభ ప్రారంభిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రబోధం

న్యూఢిల్లీ, నవంబరు 23:

కాంగ్రెస్ సంస్థలో ప్రజాస్వామ్య వ్యవస్థ, పద్ధతి లేకుండా పోయినందువే దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆ సంస్థ బలహీనమైనదని, ఈ విషయంలో ఇప్పుడు కాంగ్రెస్ వాదులు మేల్కొని, సంస్థను సజీవం చేసుకొని సోషలిస్టు లక్ష్య సాధనకు పూనుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఎ. ఐ. సి. సి. రిక్విజిషన్ సమావేశాన్ని ప్రారంభిస్తూ హెచ్చరించారు.

ఎమ్మెల్యే ఎ. సి. సి. సమావేశం విశిష్టతను గురించి ప్రస్తావిస్తూ ఆమె ఇలా అన్నారు: మనం ఎన్నుకున్నమార్గం సులభమైనదికాదు. కష్టాలతో కూడుకున్నదిగా అంతేగాక, ఇది పూర్తిగా ప్రమాద భూయిష్టం కూడా మిమ్మల్ని హెచ్చరించడం జరిగింది మీరిక్కడకు రాకుండా నిరోధించడానికి ప్రయత్నాలు జరిగాయి.

ఎంతో చర్చ జరిపిన మీదట ఇక్కడకు రావాలనిమీరు నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్‌లో ఇప్పటికీ చైతన్యం మిగిలివున్నదన్న ఆశ భావాన్ని, విశ్వాసాన్ని ఇది పెంపొందించింది.

దూరదృష్టితో, కాంగ్రెస్ ఈనాడు పడివున్న కూపం అవలకు చూడగల శక్తి మనకున్నదని తెలుసుకొని మనం సంతృప్తి చెందాం. ఒక లక్ష్యంకోసం త్యాగాలు చేసే భావం ఇప్పటికీ మనలో వున్నదన్న గుర్తింపు మనకు ప్రోత్సాహాన్నిస్తున్నది. ఈ సమావేశం ఈ భావానికి అన్నింటికన్నా పెద్ద బలాన్ని అనియామె ఉద్ఘాటించారు.

శ్రీమతి గాంధి ఇలా అన్నారు: గాంధిజీ మైనారిటీ గొప్ప వాయిదాలు కూడా కాంగ్రెసు సభ్యులు కేవలం తమ లక్ష్యాలను సాధించడానికి, వాటిలో జయాన్ని సాధించటానికి మాత్రమే పనిచేస్తామనుకోరాదు. వారు ప్రధానంగా తాము బ్రతుకుమార్గంలో పోతున్నామా లేదా అన్న విషయాన్ని గుర్తించుకోవాలి అని ఉద్ఘాటించారు. మన ప్రధాన శత్రువు, మన సభ్యులు సరియైన మార్గాన్ని అనుసరిస్తున్నారా? లేదా అన్నది గమనించటం కూడా కావాలి. ఆశయాల అమలుకు మనం చేపట్టే సూత్రాల ఆచరణకు మనం రూపొందించిన కార్యక్రమాల అమలుకు మనం పూర్తయి పూర్వకంగా, శక్తి సామర్థ్యాలన్నీ వెచ్చించి పనిచేయాలి. అనేక పర్యాయాలు స్వతంత్ర సమరంలో మనం తడబడి పడిపోవటం జరిగింది. కాని ఈ పతనాలను చరిత్రలో అవమానకరాలుగానూ పోట్టలుగానూ ఎవ్వరూ చిత్రీకరించటంలేదు. కాని అదే చరిత్ర ఒక స్వతంత్ర యోధుడు కాని లేదా ఒక సంస్థ కాని పడటం జరిగాక తిరిగి కాళ్లమీదలేచి పోరాటాన్ని కొనసాగించటానికి పూనుకోకపోతే మాత్రం క్షమించదు. సిగ్గుచేటుగా చిత్రిస్తుంది. పడిపోవటం అన్నది జరిగాక భయంచేత అదర్శాలకు వ్యతిరేక మార్గాన్ని తీసుకోవడం చాల ఆక్షేపణీయకరం చరిత్రలో అది ఆ విధంగా చిత్రింపబడుతుంది.

భారతదేశం చరిత్రలో ఒక మలుపు తిరిగినప్పుడల్లా రెండుతరాల మధ్యనున్న వర్గాల మధ్యనున్న, పరోవ్వుద్దులకు యువకులకు మధ్య సంఘర్షణలు తప్పనిసరి అయినవి. అయితే ఈ అభిప్రాయ బేధాలు ఒక్క వయస్సుకు సంబంధించినవే కావు ఆలోచనలకు చెలరేకు సంబంధించినవి. చాలామంది పరోవ్వుద్దులై అయినా కాలానికి అనుగుణమైన మార్పులకు తలబగ్గుతారు. కొత్తదారులు, కొత్త మార్గాలు తొక్కుతారు.

ఇప్పుడు నూతనకాలం ప్రపంచ మంతా కొత్త సవాళ్లను విసురుతున్నది. అదేమాదిరి సవాల్ మన కాంగ్రెసు సంస్థ ఎదుట కూడా వున్నది. అయితే ఒక విధంగా చూస్తే ఇది కొత్తదేకాదు గతంలో కూడా కాంగ్రెసు సవాళ్లను ఎదుర్కొన్నది. అయితే తమ ఎదుటనున్న ప్రజల ఈ పిలుపులను, వాంఛితాలను పూర్తిచేయగా వారి భవిష్యత్ కోర్కెలను వాంఛితాలను కూడా కాంగ్రెసు దూరదృష్టితో చూసి ఈ సవాళ్లను ఎదుర్కొన్నది. ఈ దూరదృష్టి గతంలో కాంగ్రెసుకు ప్రత్యేకం. కొత్త కొత్త సమస్యలు తలెత్తుతూ వుంటే గతంలోనే కాంగ్రెసు మహా నాయకులు మనకు ముందుమార్గం చూపి వెలుగులను ప్రసరించారు. గాంధిజీ చెప్పినట్లే గతంలో మనకు అవసరమైన వెలుగునిచ్చారు. కాని తమ తమ కొంత మంది కేవలం గాంధి చెప్పిన మాటలను చిలకపలుకులవలె వల్లెవేసి చేస్తూ వాస్తవాన్ని పరిశీలించటం మరిచిపోయారు. ఆవిధంగా పరుగులంలోనే మహా నాయకులకు తోడ్పడిన దూరదృష్టిని కోల్పోయారు. ఈ కారణంగనే అధినాయక స్థానంలో గల ఈ వ్యక్తులు ప్రజలను కొత్త వెలుగులను యిచ్చు సూర్య చంద్రులయ్య అధికారాన్ని కోల్పోయారు.

ఆమె ఇంకా ఇలా అన్నారు. నేడు కాంగ్రెసు అంధకారంలో చిక్కుకుని వున్నది. మనం పీకట్లతో పిరాడాలి. కొత్త వెలుగులను చూడాలి. మన మన స్వలాభ పరిష్కరించుకొని ప్రజాస్వామ్యబద్ధంగా వుండాలి. మనం మన ఆదర్శాల పట్ల, విధానాల పట్ల స్థిరచిత్తులై వుంటే వాటిని అమలు చేయటానికి కృతనిశ్చయులమైతే మనం నిలద్రొక్కుకుంటాము. ఇందుకు సమైక్యతతో కృషి చేయాలి. ఈ సమైక్యతతో మనం రాష్ట్రం, ప్రాంతం, మతం, కులం అనే సమస్యలను. విస్మరించాలి. మనం భారతమాత పట్ల పితృభక్తులమైతే ఆ విధంగా చేయుగలం.

శ్రీ నిజలింగప్ప ఆయిన అధ్యక్షస్థానం మరి కొంతమంది సభ్యులు తమను కాంగ్రెసు నుంచి తొలగిస్తూ తీసుకున్న చర్యను ప్రస్తావించినప్పుడు శ్రీమతి గాంధి లాగా చరించి పోయారు. గొంతు గద్గదికమైంది. కనులు నెమ్మగిల్లాయి.

రుద్దమైన కంఠంతో చెంపపై వెంట నిప్పటి బిందువులుజారుతూ వరగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి 'మనం నేడు ఇక్కడ సమావేశమై నప్పుడు ఆరంభంలో శ్రీ బహుగుణనాథ్ నన్ను బయటకు నెట్టేశారు' అని చెప్పారు. కాని మొట్టమొదట బయటకు త్రోసివేయబడినదెవని కాను. శ్రీ బహుగుణేను కేవలం తమ పదవి నుంచి నెట్టివేశారు కాని నన్ను కాంగ్రెసు నుంచి బయటకు త్రోసివేశారు అన్నారు

భావనేశంలో, హృదయానుగత దుఃఖితి రేకంలో తమ ప్రసంగంలో కి సగించలేకపోతే ? అనిపించింది కాని నిలదొక్కుకుని ప్రధాని తమ ప్రసంగాన్ని కొనసాగించారు.

ఆమె వెంటనే ఇలా అన్నారు. ఈ ఉదయం శ్రీ కృష్ణమాచారి నన్ను కాంగ్రెసునుంచి ఎవరూ బహిష్కరించలేరు అని చెప్పారు. ఆయన అన్న ఈ మాటలలో నేను ఏకీభవిస్తున్నాను' ఈ మాటలు ఆమె అన్నప్పుడు హర్షధ్వనాలు మిన్నముట్టాయి.

ప్రధాని కొనసాగించారు. 'మీరు శ్రీ టి. టి. కృష్ణమాచారి వేటి ఉద్యమం ఏమి చెప్పారో విన్నారు. నన్ను కాంగ్రెసులోనుంచి ఎవరు బయటకు గెంటివేయలేరు అని ఈ యనఅన్నమాటలలోనేనుఏకీభవిస్తాను. అది చట్ట సంబంధమైన విషయంకాదు. లేక బహిష్కరణ పుత్రర్వులువేస్తూ తీర్మానం చేయటంవల్లకాదు. మానసిక ప్రవృత్తికి సంబంధించిన విషయమది.

మనం లోగడ బ్రిటిషు సామ్రాజ్యవాదంతో పోరాడాము. మనల్ని అమార్గంలోంచి ఎవ్వరూ తప్పించలేకపోయారు. నేడు కూడా మన ఆదర్శాలకోసం మన లక్ష్యాలకోసం మనం అనుసరిస్తున్న మార్గాన్నుంచి మనల్ని ఎవ్వరూ తప్పించలేరు.

(పెద్దపెట్టున హర్షధ్వనాలు) తాము ప్రభుత్వంలో వుంటామా ? వుండమా ? అన్నది ప్రశ్నకాదు. మనం చేయాలనుకున్నది చేయు గలికి మనం ఎంత కృత నిశ్చయులమో అన్నదే ప్రశ్న. మన లక్ష్యాన్ని నెరవేర్చుకోవానికి మన మెంత గట్టి పట్టుదల కలిగివున్నాము అన్నదే ముఖ్యం. మనలో ఉద్వేగం ఉత్సాహం వుండేలా చూసుకోవాలి. ఈ చైతన్యం వుంటే మనల్ని ఎవ్వరూ ఆపలేరు.

ఈ విధమైన ధైర్య స్థైర్య శక్తి సామర్థ్యాలే కాంగ్రెసుకు నేడు నవలు నెదుర్కొనే కొత్త జన్మను శక్తిని ప్రసాదిస్తాయి అనామె నివరించారు.

ఏకమత్యం విషయం ప్రస్తావించి అమె ఇలా అన్నారు.

ఏకమత్యం విషయం ప్రస్తావించి తమ వర్గం కయ్యాలకు దిగరాదని ఏకమత్యానికి తలుపులను మూసివేయడం అనేది చేయరాదని పేర్కొంటూ ఈ విషయంలో శ్రీ టి. టి. కె. చెప్పిన మాటలతో తాను ఏకీభవిస్తున్నాము అన్నారు.

అయితే తలుపులు తెరిచి వుంచడం అనేది అన్ని విషయాలలోను సాధ్యంకాదు అనిఆమె వివరించారు. కొన్ని సందర్భాలలో మనం తలుపులు మూసివేయనిదే మన లక్ష్యసిద్ధి కష్టం. ఎన్నిక్కి ముందుకు తోసికుంటూ ఆటంకాలు పెట్టే వారు మనలో ప్రవేశించకుండా కొన్ని తలుపులు బంధించి వేయడం తప్పనిసరి అనిఆమె పేర్కొన్నారు. మన విధానాలకు, మన ఆశయాలకు దూరంగా మన ఆదర్శాలకు వ్యతిరేకులయినవారి పట్ల మనం తలుపులు మూసివేసి తీరుతాము'' అని ఆమె ఉద్ఘాటించారు.

అయితే వ్యక్తిగతవిబేదాలవల్ల కాంగ్రెసులో పరిణమిస్తాయనే రీతి ఆవకాశమిండదు కాని ఇతరులు విధానాలు పట్ల అభిప్రాయ బేధాలు వచ్చి కాంగ్రెసును వదిలిపోయినా ఎరికి వారెక్కడున్నా సరే, వారు మన విధానాలకోసమ్మకమున్నట్లయితే వారు తిరిగి రావటానికి పదే పదే ప్రయత్నాలు తెలిసి వుంటాయి ఇండిపెండెంట్‌లు అనే పేరుతో గాని వ్యక్తి పేరుతో వారు వ్యవహరించబడుతూ వుండనివ్వండి, వారికి తిరిగి రావటానికి ఆటంకం వుండదు కాని వారు మన విధానాల పట్ల కార్యక్రమాల పట్ల మనమన్నారీలోను పూర్తి విశ్వాసం కలిగి వుండాలి పనిచేయుతూ కావాలి

ప్రజలకు కాంగ్రెసుకు మధ్య ఎటువంటి ఏర్పడ్డ అగాధాన్ని తొలగించటమే మన ప్రధాన లక్ష్యం కావాలి అని ఆమె ఉద్ఘాటించారు. తమనిమనం అమితనేగంగాచేయారి. ఆవిధంగా కాంగ్రెసు తిరిగి ప్రజల సంస్థ కావాలి. ప్రజాబాహి కావాలి, అంటేకాదు మనం ప్రజలలో ప్రజాస్వామ్య తత్వాన్ని పెంపొందించాలి. ఆ విధంగానే పురోగమనం సాధ్యమని నమ్మజెప్పాలి అని శ్రీమతి గాంధి చెప్పారు. ప్రజలకు మనం వారి కోరికలన్నీ ఎరిపారి తీర్చడం కన్నా సాధ్యమని నమ్మ చెప్పగలగాలి.

స్వాతంత్ర్య సమరకాలంలోకూడా ప్రజలు తమ పోరాటాన్ని దాదాపాలం కి సగించ లేదనివచ్చినది. ఒక్కరోజులో స్వాతంత్ర్యం రాలేదు. అలాగే పేదతనంపై మన పోరాటాన్ని కూడా మనం గట్టిగా కొనసాగించాలి. ఒక్కసారిదతనంమీదేకాదు. కులతత్వం మీద అన్యాయం పెట్టి కూడా మనం పోరాటం సాగించాలి. ఈ చెడ్డతనాన్ని తొలగించటానికి ప్రభుత్వం ప్రజలు చేతులు కలపాలి. అప్పుడే ఇది సాధ్యం అవుతుంది.

శ్రీ స్వామ్యవాద లక్ష్యాలను సాధించటానికి మన దేశ ప్రజలు అనేక ఆటంకాలను అవరోధాలను అధిగమించాలి. ఇట్టి ఆటంకాలు అవరోధాలు పాశ్చాత్య దేశ ప్రజలకు లేవు. ఎందుకంటే అక్కడ అదేశాల్లో కులాలు పద్ధతి లేదు. అక్కడ అస్పృశ్యతలేదు. అంటేదేనేడు మన దేశంలో వెనుకబడిన జాతుల ఆర్థికస్థితి మెరుగు అయితేనే చాలదు అన్న విషయం గుర్తించాలి. వారికి సాంఘిక ఉద్ధరణ కూడా కావాలి. అహమ్మదాబాదులోని మత కలహాలను అమె ప్రస్తావించారు 'మనం ఇప్పుడే కొంతమంది మన సభ్యులు మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానం చేశాము అయితే మనం కాంగ్రెసు వాయకులు, సభ్యులు కాని ఎంతో మంది మృతికి కూడా సంతాపం తెలపవలసివున్నది. వీరు అహమ్మదాబాద్‌లోను గుజరాత్‌లోను మరణించినవారికి కూడా సంతాపం తెలుపుమని కోరుతున్నాను. వారు మన రాజ్యాంగంలో సమాన పౌరులు కలిగివున్న పౌరులుగా మరణించారు. మనం వారిని కాపాడలేకపోయినాము. వారి ఇండ్లనుఆస్తులను కాపాడలేకపోయాము. అందువల్ల వారి మృతి పట్ల మన విచారాన్ని ప్రకటించనవసరమున్నది. అహమ్మదాబాదులోను గుజరాత్‌లోను జరిగినది భారతమాతకు మచ్చ. ఒక పెద్ద కళంకం అని మనం గుర్తించాలి.

పరోక్షంగా ఆమె ఈ సందర్భంలో గుజరాత్ ప్రభుత్వాన్ని ఖండించారు. మత సంబంధమైన కొట్లాటలనుంచి ప్రజలను రక్షించలేకపోయినందుకుగాని కొట్లాటలు ప్రారంభమైనాక వారి ప్రాణాలను కాపాడలేకపోయినందుకు వారి పరిస్థితులను చేయవలసిన విధంగా అదుపు చేయబడలేదు. ప్రపంచంలో ఎక్కడేమి జరిగినప్పటికీ మనం దాన్ని అదుపు చేయలేకపోయినప్పుడు గాని, మన దేశంలో జరిగే ఇట్టి వాటిని హుందాతనం పమ్ముకోకుండా అరికట్టగలగాలి. ఈ పరీక్షలో మనం చెప్పుకోదగినంత జాగ్రత్తార్థులము కాలేదు.

గురునానక్ 500వ జయంతి విషయం కూడా ఆమె ప్రస్తావించారు. ఈ సందర్భంగా గురునానక్‌కు జోహార్లు అర్పించాలి అన్నారు.

గాంధి శత జయంతి సంవత్సరంలోనే గురునానక్ 500వ జయంతి ఉత్సవాలు జరగటం గుర్తించదగ్గ విషయం. దేశం యొక్క గౌరవాన్ని ప్రపంచపు ఉపుమిడించజెసిన రీయులను మనం జ్ఞాపకం చేసుకోవాలి.

తమపై దుష్ప్రచారం చెస్తున్నవారి విషయం కూడా ఆమె తమ ప్రసంగంలో ప్రస్తావించారు. మనం మనల్ని వ్యతిరేకించే వారిపద్దనుంచివిమర్శలు తప్పక స్వీకరిస్తాము అందుకు సిద్ధమేగాని అవతలి వ్యక్తులు మతి లేగజారిపోలు అబద్ధాలు తప్పు నిరాధారాల ప్రచారం చేస్తూ వుంటే అది పోరేమాట అని ప్రధాని అన్నారు.

మీరు మనపై మోపబడిన నిందనివే వుంటారు. సైనిక దళ విమానాలను నేడు ప్రతినిధులను తీసుకురావటానికి ఎడాము అన్నారు.

ప్రతినిధులు సిగ్గు సిగ్గు అని కేకలు వేశారు. కాని ఈ విషయంలో నిజానిజాలు నిర్ణయించవలసింది మీరే. ఇక ఇంతకన్నా మరో విషయం ఏమిటి అంటే సభ్యులను పిలవటానికి అమె ప్రభుత్వ కారు పోనును వాడారని ఆరోపించారని ఇది మరో నిరాధారమైన ఆరోపణ అని ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

# రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. నిరయాలు దురదృష్టకరం

## కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబరు 23:

రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలు అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్నసాయంత్రం ఇక్కడి పత్రికా విలేఖరులతో అన్నారు.

నిజలింగప్ప పత్రికా విలేఖరులను కలుసుకోలేదు. ఆయన కార్యదర్శి ద్వారా ఈ వ్యాఖ్యానం అందజేశారు. కాంగ్రెస్‌అధ్యక్షునికి ఒంట్లో బాగా లేదని ఆయన కార్యదర్శి చెప్పారు.

### శ్రీ కామరాజ్

శ్రీ కామరాజ్ వ్యాఖ్యానిస్తూ, నిన్న జరిగిన సంస్థాబద్ధమైన ఎ. ఐ. సి. సి. సమావేశంకాదని, ప్రభుత్వ ఎ. ఐ. సి. సి. సమావేశమని, దీనికి 90 మంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ప్రధాని పార్టీకి చెందిన 45 మంది పార్లమెంటు సభ్యులు హాజరైనప్పటికీ ఆ సభ్యులు అవగాహనలేనివారని తెలిపింది.

నిన్నటి ఎ. ఐ. సి. సి. సమావేశానంతరం జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్‌సోషలిస్టులు తమిళనాడు పార్టీల కార్యక్రమాన్ని కొత్త అధ్యక్షుడు, కేంద్రప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించాలని కోరింది.

వాషింగ్టన్, నవంబరు 23: 1972 సంవత్సరంలో అమెరికా ఒక నౌకను జపాన్‌కు అప్పగించి వేయగలదని అక్కడి అధ్యక్షస్థానాలు ఎత్తి చేయగలదని అధ్యక్షుడు నిక్సన్ ప్రకటించారు.

# రిక్విజిషన్ సమావేశం

## హాజరయిన సభ్యుల వివరం

న్యూఢిల్లీ, నవంబరు 22: ఎ. ఐ. సి. సి. కి చెందిన 440 మంది ఎన్నికైన సభ్యులు 54 మంది నామినేటెడ్ సభ్యులు రిక్విజిషన్ సమావేశానికి హాజరయినారు.

సమావేశానికి హాజరయిన పై 494 మంది కాక మరి ఆరుగురు ఎన్నికైనసభ్యులు శ్రీమతి ఇందిరాగాంధికి తమ మద్దతును తెలియజేస్తూ వర్తమానం పంపారని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ విప్ కె. రఘురామయ్య పత్రికా విలేఖరులకు చెప్పారు.

నామినేటెడ్ సభ్యులు 94 మంది కాక ఎ. ఐ. సి. సి. లో మొత్తం 705 మంది ఉన్నారు.

ప్రధానివర్గానికి మద్దతు తెలియచేస్తూ వర్తమానం పంపినవారు శ్రీ మహావీర్‌ప్రసాద్ బిహార్, అస్సాం రైతులకు పరుపలి అభిమతమేయడానికి ప్రభుత్వం తుదిరకే ఒక ఎరువుల పరపతి పథకం కార్పొరేషన్‌ను నెలకొల్పుతుందని ఆయన తెలిపారు.

రైతులు ఎరువులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎరువుల వినియోగాన్ని పెంచుటకు ఎరువుల వినియోగాన్ని మరింతగా పెంచే చర్యలు సర్వహంగాలతో దన్నారు.

# సౌభ్రాతృత్వ సందేశాన్ని అందచేసినమహనీయుడు

## గురునానక్ రాష్ట్రపతి నివాళులు: ఢిల్లీలో లక్షలాది ప్రజానీకంతో పెద్ద ఊరేగింపు

న్యూఢిల్లీ, నవంబరు 23— గురునానక్ ఆయన కాలంలో పెద్ద సోషలిస్టు అని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న అభివర్ణించారు. అన్ని సమస్యలపట్ల ఆయనది ఆదర్శాత్మకమైన దృక్పథంగా పేర్కొన్నారు. ప్రపంచపరిస్థితి గౌరవభావం కలిగి ఉండడం వల్ల వారి విశ్వాసం - గౌరవం సంపాదించి వారి ద్వారా జీవనోపాధిని సమకూర్చుకోవాలన్న అంశం ప్రాముఖ్యతను నొక్కి వక

# [illegible] వాగ్దానం

(1 వ పేజీ తరువాయి)

తమలు పరుచడానికి వీలైన విషయాలను రూపొందించాలి. సులభంగా వాటిని దీర్ఘకాలిక పథకాలుగా అమలు పరుచాలి.

[illegible] సమాజం ఏర్పడుతుంది సభ్యులు [illegible] పెట్టుబడులు జలసేకరణకు ఆదాయం పుట్టుంది. సభ్యుల సంఖ్య హెచ్చుగా వుంటే పరిరంగనభివృద్ధి వుంటుంది.

ప్రజలకు సమానావకాశాలు కలిగించడం మన ప్రభుత్వ లక్ష్యం. ఇది పూర్తిగా సామ్రాజ్యమే పుంటే ఎక్కువ సమానావకాశాలు వాస్తవంగా ప్రజలకు అభివృద్ధి అయ్యేవి.

సమస్యలు ఎదురైనంత సంపన్నులవుతూ మెనుకబడిన వర్గాలు అనుదిన సమస్యలతో నిరంతరం సతమతమయ్యే పరిస్థితిని నిరోధించకపోవడం. దేశపు పరిస్థితులను సమర్థంగా పరిష్కరించడానికి తగిన అవకాశాలు కలిగించి వెనుకబడిన వర్గాలు ప్రజలు పెరుగుతూ వస్తుంది. సభ్యుల సంఖ్య హెచ్చుగా వుంటే పరిరంగనభివృద్ధి వుంటుంది.

ప్రజలకు సమానావకాశాలు కలిగించడం మన ప్రభుత్వ లక్ష్యం. ఇది పూర్తిగా సామ్రాజ్యమే పుంటే ఎక్కువ సమానావకాశాలు వాస్తవంగా ప్రజలకు అభివృద్ధి అయ్యేవి.

సమస్యలు ఎదురైనంత సంపన్నులవుతూ మెనుకబడిన వర్గాలు అనుదిన సమస్యలతో నిరంతరం సతమతమయ్యే పరిస్థితిని నిరోధించకపోవడం. దేశపు పరిస్థితులను సమర్థంగా పరిష్కరించడానికి తగిన అవకాశాలు కలిగించి వెనుకబడిన వర్గాలు ప్రజలు పెరుగుతూ వస్తుంది.

ఆరోగ్య, వైద్య సౌకర్యాల రంగంలో వ్యాధులను ముందుగా నిరోధించే కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వ్యాధుల చికిత్సకు అనుసరించుతున్న పద్ధతులను పరిశీలించడం కంటే, వ్యాధుల నిరోధానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ఉత్తమ మార్గం. మరణాలు కొన్ని రాష్ట్రాలలో వ్యాధుల నిరోధక కార్యక్రమాలు సత్ఫలితాలనిచ్చినవి.

శ్రీమతి ఇందిరాగాంధీ రాజీనామా చేయడం మహాయుద్ధ విషయాలు వెల్లడి చేయడం లేదని సోషలిజం అనే లక్ష్యానికి చేసిన విధానాలలోని వివిధ కోణాలు అవగాహన ఉండాలని మాత్రమే కొన్ని [illegible] అన్నారు.

జీవన విధానం యొక్క యీ సమగ్ర చిత్రాన్ని నిర్మాణాత్మక రంగాలలో పెట్టి మనం దిద్దవలసి వుంటుంది. సాంఘిక బాధ్యతను గుర్తుకు తెచ్చుకోవలసిన ప్రధాన మంత్రి వివరించారు.

ఈ సమగ్ర జీవన విధానంలోనే కుటుంబ నియంత్రణగురించి కూడా ఉన్నాయని పేర్కొంటూ అదే "సోషలిజం" అనే అవగాహనకాని [illegible] పనులు ఎలాగో అలాంటి తప్పనిసరేమీ లేదు అన్నారు.

సమస్యలు ఎదురైనా మన దేశంలో పెద్ద సమస్య అధికమయిందని తాము కేవలం సమస్యలు ఎదుర్కొన్నవారి విషయమే గాక నేడు దేశంలో [illegible] అందను కూడా సమస్యలను ఎగ దన్నుతున్న వారి విషయంలో ఆందోళన చెందు చెందుతున్నారనిఆమెఅన్నారు. "మనం ప్రజాభిప్రాయాన్నియిట్టి చర్యలకు పతిగామలచినప్పుడు ఎదురైన నిరోధానికి తగుచర్యలను తీసుకోవలె."

పార్లమెంటరీ విధానం వ్యవసాయ విధానం, సోషలిస్టు రంగంలోని సంస్థల ఏకస్వామ్యీకరణం మొదలగు వ్యవహారాలను విడివిడిగా పరిశీలించేందుకు 10 పరిశీలక సంఘాలను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.

ఈ పరిశీలక సంఘాలలోనే కొన్నింటికి ఉప సంఘాల ఏర్పాటు చేసి, రైతు సమస్యలు, కార్మిక సమస్యలు మున్నగునవి పరిష్కరించే కృషి చేయాలని కూడా ఆమె అన్నారు.

కార్మికులపట్ల నూతన దృక్పథాన్ని అవలంబించి, దేశ పునర్నిర్మాణంలో వారి సహకార సహకారాలను పొందాలి. మన కార్యక్రమాలలో పాల్గొనుకంటవరకుచేస్తున్న ట్లయితే ఉత్పత్తిలో పెరుగుదల కనపడుతుంది.

వివాదాల వల్ల ఎట్టి ప్రయోజనము ఉండబోదు. ఈ వివాదాలను కార్యరూపంలోకి ఏ విధంగా దించాలి అన్నదే ప్రధానమైన సమస్యగా పరిష్కరించాలి.

మనం అతి క్లిష్టమైన పరిస్థితులలో ఉన్నాము. కొంత మంది పార్లమెంటు కాంగ్రెసు సభ్యుల విడిపోయి ప్రతిపక్షంలో కూర్చున్నందువల్ల ఉత్పన్నమైన క్లిష్టపరిస్థితి కాదు యిది. ఆర్థిక, సాంఘిక పారిశ్రామిక రంగాలలో నెలకొని వున్న కొన్ని పరిస్థితులలో యీ క్లిష్టత యిమిడిఉన్నది, కాని నేటి ఎ. ఐ. సి. సి. సభ్యులు యీ పరిస్థితిని ఎదిరించి నిర్భయల ధైర్యస్థైర్యాలను చూపించారని కూడా ఆమె ఉద్ఘాటించారు.

ఆమె యీ సందర్భంలో యిలా అన్నారు: "అయితే నేను ఎ. ఐ. సి. సి. సభ్యులలో లక్ష్యశుద్ధిగల ఐకమత్యం చూసి నేను ఆనందపడుతున్నాను. సున్నిత్వమూ లేనంత కర్తవ్యనిరతితో వీరు మన సమావేశాలలో పాల్గొంటున్నారు. మనం యీ ఐకమత్యంలో ఆర్థిక పునరుజ్జీవనం కోసం పురోగమించాలి.

ఆమె కాంగ్రెసును వదిలిన వారంతా తిరిగి పార్టీలోచేరాలని గట్టిగా విజ్ఞప్తి చేశారు.

ధనిక వర్గానికి పేద వర్గానికి మధ్యనున్న వ్యత్యాసాన్ని తక్కువచేసే మహత్తర కార్యంలో భాగస్వాములు కావటానికి యువకులు కాంగ్రెసులో చేరాలని కూడా ఆమె విజ్ఞప్తి చేశారు.

నా ఉద్దేశంలో ఈ మహత్తర కార్య సాధనకు ప్రతి స్త్రీ పురుషుడూ, పిల్లలు కూడా చేదోడు వాదోడుకావాలి అని ప్రసంగాంతాన అన్నారు.

## సభ్యుల వాదన

(4 వ పేజీ తరువాయి)

అటు తర్వాత జనగణ మనతో సభ ముగిసింది.

### బ్రతుకు; బ్రతకనీ

ప్రేమ భవన్ పింది చలన చిత్ర సంగీత దర్శకుడు. అయిన ప్రత్యేకంగా ఈ పాటను వ్రాసి సభాంతానపాడారు. దాని సారాంశం ఇలా వుంది.

"ఖుర్ఆన్ అవుర్ గీతా ఆవుర్ ఖురాన్ సే
"యహ్ తో హై బందగీ కాంస్తా
"యహ్ తో హై ఇబ్ వాసన్ అవుర్ కబీర్కీ"
తినికర్థం యిది...

నువ్వు బ్రతుకు ఇతరులను బ్రతకనీ. గీతలోను ఖురాన్‌లోను తిలకించి వున్నదిదే. ఇదే గురునానక్, కబీర్‌దాసులు చెప్పిందికూడా.

—:o:—

## వివాహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 23: శ్రీ పి. పూర్ణానందంగారి జ్యేష్ఠపుత్రుడు చి: శివ సుందరం (ఆంధ్రపత్రిక ప్రతినిధి, హైదరాబాద్)కు శ్రీ పల్లకూరు మోహన్ హేశ్వరరావుగారి జ్యేష్ఠపుత్రిక చి: సౌ: సుధారాణినిబట్టి మొన్న రాత్రి కోటిలోని గుజరాతీ కళ్యాణమండపంలో వైభవంగా వివాహం జరిగింది. ఈ వివాహానికి పలువురు పెద్దలు, పురప్రముఖులు, పత్రికా ప్రతినిధులు హాజరై ఎథగావారుల దీవెనలందించారు.

# మైసూర్ మంత్రివర్గ సుస్థిరత చెడ్డదు

## పార్టీలో చీలికపై వీరేంద్రపాటిల్ వ్యాఖ్య

గుల్‌బర్గా, నవంబరు 23: మైసూరు ఎమ్. ఎల్. ఎ. ల లో 36 మంది ఢిల్లీలో జరుగుతున్న రిక్విజిషనిస్టుల సమావేశానికి హాజరైనారని కొంతమంది తిరుగుబాటు కాంగ్రెసు నాయకులు చెప్పుతున్న మాటలు కేవలం రాజకీయ సంకల్పమే కాని వాస్తవం కాదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ గత రాత్రి పేర్కొన్నారు.

నిన్న రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ యిటువంటి కొన్ని రాష్ట్రాలలో వ్యక్తుల నిరోధక కార్యక్రమాలు సత్ఫలితాలనిచినవి అన్నారు.

ఎవరికి నిజంగా అంత బలమే వుంటే అసెంబ్లీలోనే బలాబలాలు పరీక్షించుకుని తిగి వచ్చుమని కూడా ఆయన సవాల్ చేశారు. అంతేగాక పార్టీలో చీలిక ఏర్పడిన పరిణామం మైసూరు మంత్రివర్గంపై యేట్టి ప్రభావం లేదని దాని సుస్థిరత ఏమీ దెబ్బతిన లేదు అని ఆయన అన్నారు.

—:o:—

# పశ్చిమబెంగాల్ మంత్రికి గాయాలు

## బంగ్లాకాంగ్రెస్ బహిరంగ సభలో రాళ్ళురువ్వినఫలితం

న్యూఢిల్లీ, నవంబరు 23: గుజరాత్‌లో పక్కనే ప్రదేశ్ కాంగ్రెసు ఏర్పాటుకు తగు ఏర్పాట్లు చేయడానికి రిక్విజిషనిస్టు సమావేశానికి హాజరైన 4 గురు ఏ. ఐ. సి. సి. సభ్యులు, మరి కొందరు రాష్ట్ర ఎం. ఎల్. ఏ. లు నిర్ణయించుకున్నారు.

గుజరాత్‌లో పక్కనే ప్రదేశ్ కాంగ్రెసు ఏర్పాటుకు నన్నపోలు ఇరువురి ప్రారంభం కాగలవు అన్న విషయం నేడు ఇక్కడ ఇందిరాగాంధికి సిద్ధత్తు ఎస్తున్న గుజరాత్ కాంగ్రెసు వర్గాలు స్పష్టం చేశాయి.

ప్రస్తుతానికి వారోక తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేస్తారని, బరోడా పత్ హేంబారావు కన్వీనర్‌గా వ్యవహరిస్తారని తెలియవచ్చింది.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధికారం ఎస్. ఎల్. ఎ. లు కాంగ్రెసు అధ్యక్షుని వర్గాన్ని బలపరుస్తున్న విషయం విదితమే.

# నిజలింగప్ప తీసుకున్న క్రమశిక్షణ చర్యలు మాఫీ

## —ప్రధానివర్గం ఎ. ఐ. సి. సి. ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 23: శ్రీ నిజలింగప్ప, కార్యవర్గంలోని ఆయన మద్దతుదారులు అక్టోబరు 30 వ తేదీ నుంచి తీసుకున్న క్రమశిక్షణ చర్యలన్నీ చెల్లవని అఖిల భారత కాంగ్రెసు సంఘం నేడు ఏకగ్రీవంగా ప్రకటించింది.

శ్రీమతి గాంధి ఇప్పటికీ పార్టీ ప్రాథమిక సభ్యురాలుగాను, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకురాలుగాను కొనసాగుతున్నారని ప్రకటిస్తూ ఎ. సి.సి. మరొక తీర్మానాన్ని కూడా ఆమోదించింది.

ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని సభా అధ్యక్షుడుసదుపులూ వుండగా శ్రీయుతులు దర్బారాసింగ్ (పంజాబ్) భగవత్‌జా ఆజాద్ (బీహారు) ప్రభృతులు లేచి నిలబడి, క్రమశిక్షణ చర్యకు గురి అయిన పార్లమెంటు సభ్యులు శ్రీ అర్జున్‌అరోరా శ్రీ శశిభూషణను పార్లమెంటులో సమావేశం చేసినందుకు నిరసన తెలియజేశారు.

ఆ తర్వాత శ్రీ సుబ్రహ్మణ్యం ఈ పార్లమెంటు కూడా సవరణలూ ఆమోదించి, ఆ ప్రకారం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినట్టు ప్రకటించారు.

## 'వాస్తవాన్ని గుర్తించే ధైర్యం లేదు'

### నిజలింగప్ప వర్గంపై సుబ్రహ్మణ్యం విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 23: ఇక్కడ జరుగుతున్న ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరవుతున్నవారి సంఖ్య గురించి శ్రీ నిజలింగప్ప అసత్యాయులు వెలిబుచ్చుతున్న సందేహాలను చూస్తే వారు, భ్రమతో కూడిన లోకంలో నివసిస్తున్నట్లున్నదని కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు అన్నారు.

ఎ. ఐ. సి. సి. సభ్యుల సమావేశంలో పాల్గొనడానికి ప్రస్తుత సమావేశానికి హాజరవుతున్నారని వారు అంటున్నారని, నిజాన్ని గుర్తించడానికి వారు తిరస్కరిస్తున్నట్లు కన్పిస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం నేటి ఉదయం ఎ. ఐ. సి. సి. రిక్విజిషను సమావేశంలో మాట్లాడగా, వారు ఎలాంటి అవాస్తవికమైన వైఖరిని అవలంబించినప్పటికీ మనం పూర్తిగా వాస్తవికంగా మెలగి, కఠోర సత్యాలను ఎదుర్కొని పార్టీ సోషలిస్టు కార్యక్రమాలను ఎక్కువగా అమలుజరపవలసివున్నదని అన్నారు. సోషలిస్టు కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని, పచ్చి బడ్జెట్టు అది ప్రతి పరిశీలించాలని ఆయన చెప్పారు. గత అయిదారేండ్లుగా మనం చూస్తున్నదానికి అది పూర్తిగా భిన్నంగా వుండాలని అన్నారు. పార్టీలోని రెండు విభాగాలు తారస్థాయిలకలసిమెలసి సుంగరుకు పోవాలని ఆయన అన్నారు

# టి. టి. కె హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

పెంకుటిళ్ళను నిర్మించడం సాధ్యపడవచ్చు. ఈ దిశలో ప్రణాళికా కాలంలోనే గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అభివృద్ధి పరిచాలి. ఈ కార్యక్రమానికి బ్యాంకుల జాతీయీకరణ సహాయపడాలి.

మరి కొన్ని రంగాలను కూడా జాతీయం చేయవలసి ఉంది. ఈ రంగాలేవో వెల్లడించి, ఇన్పుజే ప్రభుత్వాన్ని ఇనుకున పెట్టదలచడం లేదు. అయితే జాతీయీకరణ అనేది క్రమబద్ధంగా కొనసాగవలసిందే.

బ్యాంకుల జాతీయీకరణతోపాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల విస్తరణకు కృషి చేయాలి. ఉద్యోగావకాశాలను ఇరోధికం చేయాలి.

ఉత్పత్తికి విఘాతం కలిగే ఎలాంటి చర్యలనైనా తీసుకోరాదు. ఎందువల్లనంటే ప్రజల అవసరాలలో 25 శాతం మాత్రమే మనదేశంలో ఉత్పత్తి జరుగుతున్నది.

దేశం ఈనాడు రాజకీయంగాను, ఆర్థికంగాను క్లిష్ట దశలో సయనిస్తున్నది. ఇది రాజకీయంగా మరింత చిక్కు స్థితిలో వున్నది. ఇట్టి పరిస్థితిలో కన్నె మనుషుల పరిస్థితులను అంగీకరిస్తూనే, సమస్యల పరిష్కారం పట్ల సహనాన, విజ్ఞతప్రదర్శించాలి.

పరిపాలనాయంత్రాంగాన్ని కొందరు విమర్శిస్తారు. ఇదిసరికాదు. పరిపాలన యంత్రాంగం అంటేవిధానాలను అమలు పరిచేశాఖ అని అర్థం. దీన్ని సలహా సంఘంగా భావించరాదు.

పెరుగుతున్న ఉత్పత్తివల్ల కలిగే ప్రయోజనాలు సమ్యగధికారులు గుర్తించేసుకోకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడంవల్ల చిన్నరైతుకు ప్రయోజనకరంగ వుండటంలేదు. ఈ ఆధునిక పద్ధతులలనుకూలుకు పరులువలు హెచ్చుగా దినియోగించవలసివుంది. చిన్నరైతు తన అవసరాలకోసం తక్కువ ధరలు ఇచ్చే మధ్య దళారులపై ఆధారపడవలసివస్తున్నది.

మొత్తం మీద కంట్రోళ్ళు వుండాలి. నూండలికంగా కంట్రోలును రద్దు చేయడం విచారకరం. ఒక ప్రక్క సోషలిజం గురించి మాట్లాడుతూ, మరొక ప్రక్క కంట్రోలు తొలగించాలని మాట్లాడరాదు.

దేశంలో ఆర్థిక, సామాజిక రంగాలలో తీవ్రవ్యత్యాసాలు కనుపిస్తున్నవి. పాకలలో నివసిస్తున్న కుటుంబాలపాలు స్వాతంత్ర్యం లభించిన 20 ఏళ్ళ తర్వాత కూడా పాకలలోనే నివసిస్తున్నారు. అంతే కాదు. ఈ విధంగా పాకలలో నివసించేవారి సంఖ్య రానురాను పెరుగు తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం పెంకుటిళ్ళలోను, డాబాలలోను నివసించిన కుటుంబాలవారు ఇప్పుడు పాకలలోకి వెళ్ళవలసి వచ్చింది. కారణం ఏమిటి? తమ కుటుంబ సభ్యులకు చాలినంత భోజనం పెట్టగలిగేందుకే. వీరివద్ద ఆర్థిక వనరులులేవు. అందువల్ల ఇంటిఅద్దె చెల్లించలేరు. అత్యల్పంగా మధ్యతరగతి ప్రజలు (శ్రామికవర్గంగా మారిపోతున్నారు. కమ్యూనిస్టులు కోరుతున్నదికూడా ఇదే.

# సోషలిజం స్థాపన: పేదరికం నిర్మూలన

## రిక్విజిషన్ వాదుల కర్తవ్యంపై అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 23: పేదరికం నిర్మూలనకోసం, సోషలిస్టు సమాజ స్థాపనకోసం, కాంగ్రెస్ పార్టీ కొత్త రూపాన్ని సంతరించుకొని, సమన్వయపూర్వకంగా కృషి చేయవలసి వున్నదని కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ ఎ. ఐ. సి. సి. సభ్యుల రిక్విజిషన్డ్ సమావేశంలో చెప్పారు.

రిక్విజిషన్డ్ సమావేశం రెండవ రోజు కార్యక్రమాలను శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభిస్తూ, సోషలిస్టు సమాజం స్థాపనలోను ఆర్థిక, సామాజిక సమస్యల పరిష్కారంలోను పార్టీ పాత్రాన్ని బట్టి ఇక నుంచి పార్టీ విలువను నిర్ణయించబడుతుందని అన్నారు.

